# Remedial Storas

Some remedial Stotras Suggested by Sri Sri Sri Gavarraju Swamy garu are posted here. Sri Sri Sri Vedrevu Gavarraju Swamy is great upasaka of Lord Venkateswara. He conducts many rituals and encourages Bhakti cult. His Address is given below.

Sri Vadrevu Gavarraju Swamy
Sri Venkateswara Bhakti Prachara Peetam
2-2-1108/1/1, Tilak Nagar Chourasta, Sivam Road
New Nalla Kunta Hyderabad 500044.
Phone: 040 27550846.

## విఘ్న నివారణ ప్రార్థన

శ్రీ వేంకటేశం లక్ష్మీశం అనిష్టఘ్న మభీష్టదం

చతుర్ముఖేరతనయం శ్రీనివాసమ్భజామ్యహమ్

(ఈ ప్రార్థన మనం చేసే మంచి పనులకు ఆటంకం రానివ్వదు)

## కలిదోష నివారణ ప్రార్థన

కల్కినంతురగా రూఢం కలి కల్మష నాశనమ్

కల్యాణదం కలిఘ్నంచ శ్రీనివాసం భజామ్యహమ్ ॥

(ఈ ప్రార్థన కలిదోషాలను దగ్గరకు చేరనివ్వదు. యాక్సిడెంట్లు అకాలమరణాలు, చెడ్డపనులు మొదలైనవి రాకుండా రక్షిస్తుంది).

## సద్గురు ప్రార్థన

వందే నీలోత్పలస్య శశినం శేషాచలాధీశ్వరం

బ్రహ్మాద్యర్చిత పాదపద్మయుగళం లోకైకనేత్రోత్సవం

వాసిష్టై సనకాది భిర్మునిగణైః సంసేవ్యమానం సదా

భక్తా నాముఖిలార్థదాయినమహమ్ శ్రీ వేంకటేశమ్ సద్గురుమ్ ॥
(శ్రీ వేంకటేశ్వర స్వామివారినే మనం సద్గురువుగా భావించినట్లయితే మన జీవిత రథానికి ఆయనే సారథ్యం వహిస్తారు).

## అష్టలక్ష్మీ ప్రార్థన

రాజ్య విద్యాచ సౌభాగ్య మృత కామ్యపరాదికాః
సత్యభోగయోగ పూర్యాలక్ష్మీస్తాచప్రకీర్తితా ॥
(శ్రీ మహాలక్ష్మీ దేవి మనకి తల్లి గనుక – ఎనిమిది స్వరూపాలలో వుంటుంది గనుక ముందుగా మాతృదేవోభవ అన్నట్లుగా ఆమెను ప్రార్థించాలి).

## మానసిక ప్రార్థన

శ్రీ వేంకటేశ్వరా ! శ్రీనివాసా ! తిరుమలేశా !
అనాథ రక్షకా ! అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకా !
సప్తగిరీశా ! సత్యస్వరూపా ! ఆపద్బాంధవా !
ప్రభూ !
నా వల్ల ఎవరికీ ఏ విధమైన అపకారం
ప్రత్యక్షంగాగాని, పరోక్షంగా గాని జరుగకూడదు.
ఇతరుల వల్ల నాకు ఏ విధమైన అపకారం
ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని జరుగకూడదు.
నన్ను సత్యమార్గ మందు – ధర్మమార్గమందు
న్యాయ మార్గమందు నీతినియమాలతో
సద్గురుమూర్తివై నడిపించు.
నాకు ఏ ఆపదలూ రాకుండా రక్షించు !
ఏ విధమైన చెడు వ్యసనాలకు

బానిస కాకుండా నన్ను కాపాడు !

నా మనస్సు ఏ విధమైన హింసాప్రవృత్తికి

లోనుగాకుండా నన్నుద్ధరించు !

నీవే తల్లివి తండ్రివి

నీవే నాతోడు నీడ  నీవే గురుడవు, సర్వము

శ్రీనివాస రక్షమామ్ వేంకటేశ పాహిమామ్ !

## శ్రీ వేంకటేశ్వరుడే సద్గురువు

విద్యార్థులందరూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని సద్గురువుగా భావించి తమకు సకల విజయములు ప్రసాదించమని ప్రార్థిస్తూ ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం ఈ క్రింది స్తోత్రాన్ని పఠించి శ్రీ వారి చిత్రపటానికి కర్పూర హారతి యిస్తే ఎంతటి గొప్ప గొప్ప ఫలితాలు లభిస్తాయో ఆచరించి చూడండి ! నిష్ఠలు నియమాలు-భక్తి శ్రద్ధలే.

## శ్రీవారి స్తోత్రమ్

ఓం వందే నీలో త్పలస్య శశినం          శేషాచలాధీశ్వరం

బ్రహ్మాద్యర్చిత పాదపద్మయుగళం లోకైక నేత్రోత్సవం

వాశిష్టయి సనకాది భిర్మునిగణైః సంసేవ్యమానం సదా

భక్తా నామఖిలార్థ దాయినమహమ్ శ్రీ వేంకటేశం సద్గురుం ॥

## శ్రీ వేంకటేశ్వర దివ్య వర్ణన స్తోత్రం

ఈ దివ్య స్తోత్రాన్ని స్త్రీలు, పురుషులు, పిన్నలు, పెద్దలు అందరూ తప్పక చదవాలి. ప్రతిరోజూ **18** సార్లు వరుసగా చదివి కర్పూర హారతి యిస్తే శ్రీ వారి దివ్య మంగళమూర్తి దర్శనమవుతుంది.

ఓంశిరసివజ్ర కిరీటం – వదనే శశివర్ణ ప్రకాశం

ఫాలే కస్తూరి శ్రీగంధ తిలకం – కర్ణే వజ్ర కుండల శోభితం

నాసికాయాం సువాసిక పుష్పదళం – నయనే శశిమండల ప్రకాశం

కంఠేసువర్ణపుష్ప మాలాలంకృతం – హృదయే శ్రీనివాస మందిరం

కరే కరుణాభయసాగరం – భుజేశంఖ చక్రగదాధరం

స్కంధే సువర్ణ యజ్ఞోపవీత భూషణం – సర్వాంగే స్వర్ణపీతాంబరం ధరం

పాదే పరమానందరూపం – సర్వపాపనివారకం

సర్వం స్వర్ణమయం – నామ పావనం శ్రీ వేంకటేశం

శ్రీనివాసం – తిరుమలేశం – నమామి శ్రీ వేంకటేశం ॥

## శ్రీ శ్రీనివాస సుఖశాంతి స్తోత్రమ్

అశాంతిగా, మనస్సు ఆవేదనగా, ఆందోళనగా ఉన్నప్పుడు ~~ఈ~~ సుఖశాంతి స్తోత్రాన్ని **3, 5, 7, 9, 11** సార్లు మీ శక్తి కొలది శ్రద్ధా భక్తులతో చదువుకొని శ్రీ వారి చిత్రపటానికి కర్పూర హారతి యిస్తే మనసుకు ఎంతో స్వస్థత కలుగుతుంది. అశాంతి అదృశ్యమైపోతుంది.

## సుఖశాంతికి

ఓం శ్రీ శ్రీనివాస మహం వందే మౌనిహృత్పద్మ భాస్కరమ్

జ్ఞానానంద ప్రదాతారం ధ్యాన గమ్యం పరాత్పరమ్ ॥

శంకాపంకవినిర్ముక్తం సాధు సత్పురుషావనమ్

సంకటాపహరందేవం వేంకటేశం నమామ్యహమ్ ॥

సుఖశాంతి ప్రదాతారం సర్వానర్థ నివారకమ్

సచ్చిదానందరూపం శ్రీ వేంకటేశం నమామ్యహమ్॥

సుఖార్థీతత్సుఖం యాతి సుఖీయాతిమహాసుఖమ్

యత్క్రుపాతోహ్యాహం వందే వేంకటేశం నిరంతరమ్॥
ఆసేతు శీతనగరీలోకో కాంక్షతి దర్శనమ్
నమామితం వేంకటేశం కలి ప్రధ్వంసినం సదా॥
సువిఖ్యాతోస్తి యోహ్యత్ర కలౌ వేంకటనాయకః
దివ్య ప్రభాభాసితం తం వేంకటేశం నమామ్యహమ్॥
అవ్యయానంద దాతారం దివ్యశక్తి ప్రదాయకమ్
శ్రీనివాసాఖ్యం తేజః వేంకటేశం నమామ్యహమ్ ॥
మాతా మేహ్యలమేల్మంగా పితా వేంకటనాయకః
భ్రాతరో మే మిత్ర సభక్తాః త్రిలోకేమద్గ్రుహంధ్రువమ్
శ్రీనివాసాష్టకమిదం యః పఠేచ్ఛ్రద్ధ యాధియా
సుఖశాంతి సమృద్ధి భ్యాం సర్వదా సంప్రమోదతే ॥

## శ్రీ వేంకటేశ మహిషీ మహాలక్ష్మి చతుర్వింశతి నామస్తోత్రము

అత్యద్భుతమైన శక్తిగల ఈ నామావళిని ఆర్థిక బాధల నివారణకు అనునిత్యం, ఉదయం, సాయంత్రం ఆవునేతితో రెండు దీపాలు ఒకే కుందెలో వెలిగించి – ఈ క్రింది స్తోత్రాన్ని చదివి ఏడు మారేడు దళములు అలివేలు మంగమ్మ శ్రీనివాసుల చిత్రపటం మీద అలంకరించి కర్పూర హారతి అచంచల నిష్ఠతో యిస్తే త్వరలోనే గొప్ప ఫలితం లభిస్తుంది.

### స్తోత్రమ్

1. నమశ్శ్రియై లోకధాత్ర్యై బ్రహ్మమాత్రే నమోనమః
నమస్తే పద్మనేత్రాయై పద్మముఖ్యై నమోనమః॥

2. ప్రసన్న ముఖ పద్మాయై పద్మ కాంత్యై నమోనమః
నమో బిల్వ వన స్థాయై విష్ణు పత్న్యై నమోనమః

3. విచిత్ర క్షామ ధారిణ్యై పృథు శ్రోణ్యై నమోనమః
పక్వ బిల్వ ఫలాపీన తుంగస్తన్యై నమోనమః॥

4. సురక్త పద్మ పత్రాభ కరపాదతలే శుభే
సరత్నాంగదకేయూర కాంచీనూ పురశోభితే ॥

5. యక్షకర్ధమ సంలిప్త సర్వాంగే కటకోజ్జ్వలే
మాంగళ్యా భరణైశ్చిత్రైః ముక్తాహారై ర్విభూషితే ॥

6. తాటంకై రవతం సైశ్చ శోభమాన ముఖాంబుజే
పద్మ హస్తే నమస్తుభ్యం ప్రసీద హరివల్లభే ॥

7. ఋగ్యజుస్సామరూపాయై విద్యాయైతే నమోనమః
ప్రసీదాస్మాన్ కృపాదృష్టి పాతై రాలోక యాబ్దిజే
యేదృష్టాతే త్వయా బ్రహ్మరుద్రేంద్రత్వం సమాప్నుయుః

ఫలశ్రుతి

ఇతిస్తుతాతథాదేవైః విష్ణు వక్ష స్థ్సలాలయా
విష్ణునా సహసందృశ్య రమాప్రేతావదత్సురాన్
సురారీన్ సహసాహత్వా స్వపధాని గమిష్యథ
యే స్థానహీనాః స్వస్థానా ద్భ్రం శితాయేనరాభువి
తేమామనే నస్తోత్రేణ స్తుత్వా స్థానమవాప్నుయుః॥

## త్వరగా వివాహమగుటకు

ఈ క్రింది మూడు స్తోత్రములను ప్రతిరోజు **108** సార్లు పఠించి శ్రీవారి చిత్రపటానికి కర్పూర హారతి ఇవ్వాలి. శనివారం రోజున మాత్రం పఠించిన తరువాత

బెల్లం పానకం నివేదన చేసి కర్పూర హారతి అచంచల నిష్ఠతో యిస్తే త్వరగా వివాహ సంబంధములు నిశ్చయమవుతాయి.

## స్తోత్రములు

**1.** సర్వ మంగళమాంగళ్య
నిత్యకల్యాణదాయక
గృహస్థ జీవితం దేహి
త్వమేవ శరణం మమ ॥

**2.** శ్రీ కల్యాణ గుణోల్లాసం
చిద్విలాసం మహోరస్కం
శేషాద్రి మస్తకేవాసం
శ్రీనివాసం భజామ్యహం ॥

**3.** కల్యాణాద్భుత గాత్రాయ
కామితార్థ ప్రదాయినే
శ్రీవేంకటనాథాయ
శ్రీనివాసాయతే నమః ॥

## సత్ సంతాన ప్రాప్తికి

శ్రీ వేంకటేశ శ్రీనివాస
లక్ష్మీనాథ అమృతంమయ
సంతాన భాగ్యం దేహి
త్వమేవ శరణం మమ ॥

courtesy-www.vdesignhome.se

## కార్యసిద్ధికి లేదా ఉద్యోగ ప్రాప్తికి

శ్రీ వేంకటేశం లక్ష్మీశం
అనిష్టఘ్నమభీష్టదమ్
చతుర్ముఖేర తనయం
శ్రీనివాసం భజామ్యహమ్

## ఐశ్వర్య ప్రాప్తికి

ఓం.... శ్రీవత్సవక్షసం శ్రీశం
శ్రీలోలం శ్రీ కరగ్రహమ్
శ్రీమంతం శ్రీనిధిం శ్రీఢ్యం
శ్రీనివాసం భజేఽనిశమ్ ॥

## శ్రీవేంకటేశ్వర వజ్రకవచమ్

ఎటువంటి చిన్న దీర్ఘరోగాలతో అవస్థ పడుతున్న వారెవరైనా భక్తిప్రపత్తులతో చదివితే రోగనివారణ లేదా రోగం నుంచి ఉపశమనం లభిస్తుంది.

నారాయణం పరం బ్రహ్మ, సర్వకారణ కారణమ్,
ప్రపద్యే, వేంకటేశాఖ్యం తదేవ కవచం మమ.

సహస్ర శీర్షా పురుషో, వేంకటేశ, శిరోఽవతు,
ప్రాణేశః ప్రాణ నిలయః, ప్రాణం రక్షతు మే హరిః.

ఆకాశరాట్ సురానాథ! ఆత్మానం మే సదావతు,
దేవ దేవోత్తమః పాయాత్, దేవం మే వేంకటేశ్వరః.

సర్వత్ర సర్వ కాలేషు, మంగాంబాజాని రీశ్వరః,

పాలయే న్మామకం  కర్మ, సాఫల్యం నః ప్రయచ్ఛతు.

శ్రీ వేంకటేశ్వర స్వామి శ్రీ వజ్ర కవచం పుమాన్

సాయంప్రాతః పఠేన్నిత్యం మృత్యుం తరతి నిర్భయః.

ఇతి శ్రీవేంకటేశ్వర వజ్రకవచం సంపూర్ణమ్.